ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial—74003
Office—Three Lines—72126
Reg. H. 309.
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం **

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక పేజీలు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	3–75	4–25	4–90
మూడు నెలలకు	11–00	13–00	14–50
అర్ధ సంవత్సరానికి	21–50	25–50	28–50
సంవత్సరానికి	42–00	50–00	56–00

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి

క్యాబినెట్	249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి	2–00
కాంట్రాక్టు	250 సెం.మీ. 12 నెలలకు	2–00
కంపెనీ టెండర్లు, నోటీసులు, కంపెనీ అధ్యక్షోపన్యాసాలు		4–00

(సర్‌ఛార్జి అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్ "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

111947

సంపుటి 8 : సంచిక 219 * సికిందరాబాద్ 18—5—1968 శనివారం * 6 పేజీలు: 12 పైసలు

విదేశీసహాయం తగ్గుతున్నా ఆరుశాతం వంతున అభివృద్ధిసాధన

జాతీయ మండలి సమావేశంలో ప్రధాని ఇందిరాగాంధీ ఉద్ఘాటన

పౌండ్ విలువ తగ్గుదల

లండన్ లో వెండి, బంగారం గిరాకీ పెరుగుదల

లండన్, మే 17 (ఎ పి)

స్టెర్లింగ్ మారకపు నేడు ఇదివరకెన్నడూ లేనంతగా పడిపోవడంతో బంగారం, వెండిధరలు కొత్త స్థాయికి పెరిగాయి.

వారాంతపు రోజుగా ద్రవ్యం, బులియన్ మార్కెట్ లో పరిమితంగా వ్యాపారం జరిగే ఈరోజైన నేడుకూడా ఎక్తున లావాదేవీలు జరిగాయి

అమ్మకం పెరగడంతో పౌండువిలువ 20 పాయింట్లు పడిపోయింది.

ఇందులో విశేషమేమీ లేదనీ, ప్రజలు పౌండ్లను అట్టిపెట్టు కోవడానికి ఇష్టపడడంలేదనీ, బంగారం, వెండిగిరాకీ పెరగడం ద్వారా అది వ్యక్తపడుతున్నదని ఒక వర్తకుడు వ్యక్తం చేశారు.

భూటాన్‌లో ప్రప్రథమ మంత్రివర్గం ఏర్పాటు

గాంగ్‌టక్, మే 17 (యుఎన్ ఐ)

భూటాన్‌లో ప్రప్రథమంగా ఏర్పడిన మంత్రివర్గంనిన్నపారోలో ప్రమాణస్వీకారం చేసినట్టు నేడిక్కడికి అధికారికంగా అందిన సమాచారం తెలుపుతున్నది

భూటాన్ ప్రభుత్వంలో ఇటీవలి వరకూ ప్రధాన కార్యదర్శిగాఉన్న దహాపో తెన్జింఆగర్‌కు హోమ్‌శాఖ ఆర్థికశాఖ కార్యదర్శిగా పనిచేసిన దహాపోదోర్జీలకు ఆర్థికశాఖ ఇచ్చారు.

ఈ ఇద్దరు మంత్రులుగల మంత్రివర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి భూటాన్ లో భారత ప్రత్యేకాధికారిగా ఉన్న శ్రీ దాసికూడా హాజరైనారు.

నాలుగవ ప్రణాళికా లక్ష్యానికి పెక్కు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమర్థన

న్యూఢిల్లీ మే 17 (పి టి ఐ యు ఎన్ ఐ)

ఆర్థిక రంగంలో ఐదు నుండి ఆరు శాతం వరకు అభివృద్ధి సాధించాలన్న నాల్గవప్రణాళికా లక్ష్యాన్ని ఎక్కువభాగం రాష్ట్రాలు సూలంగా ఆమోదిస్తున్నట్టు నేడు జాతీయాభివృద్ధి మండలి సమావేశం చర్చలు సూచిస్తున్నాయి

విదేశీ సహాయం అవకాశాలు క్షీణిస్తున్న పరిస్థితులలో జాతీయ ఆర్థిక రంగంలో ఆరు శాతం అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో ప్రణాళికను రూపొందించడం "సాహసోపేతమైన చర్య" అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జాతీయాభివృద్ధి మండలి సమావేశాన్ని ప్రారంభిస్తూ నేడు చెప్పారు.

ఇకముందు ఆర్థికరంగంలో అభివృద్ధి గమనం అత్యంత ప్రాముఖ్యంతోకూడిన విషయమనీ, ఇంతవరకు వివిధ రంగాలలో అభివృద్ధి సాధించినప్పటికీ, తలసరి ఆదాయం చాలా తక్కువగానే ఉన్నదని ప్రధాని చెప్పారు ప్రజల జీవన ప్రమాణాలపై అభివృద్ధి ప్రభావం చెప్పుకోతగినంతగా లేదనీ, ఉద్యోగావకాశాలు తగినంతగా పెరుగలేదనీ, అసమానతల తొలగింపు విషయంలో పురోగమనం లేదని ఆమె చెప్పారు

1969 ఏప్రిల్‌లో ప్రారంభమయ్యే నాలుగవ ప్రణాళిక లక్ష్యాలు, జీవనయాల రూపకల్పనకు జాతీయాభివృద్ధి మండలి నేడు ప్రారంభించిన సమావేశం రెండురోజులు జరుగుతుంది.

సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షత వహించారు. కేంద్ర మంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశానికి హాజరైనారు. ప్రస్తుతం రాష్ట్రపతి పాలన అమలులో ఉన్న హర్యానా, ఉత్తరప్రదేశ్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల గవర్నర్లు వచ్చారు కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు కూడా సమావేశానికి హాజరైనారు.

ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ డి. ఆర్. గాడ్గిల్, ప్రణాళికా సంఘ సభ్యులు, కేంద్ర రాష్ట్రాల అధికారులు కూడా చర్చలలో పాల్గొంటారు.

జాతీయ ఆర్థికరంగంలో అభివృద్ధి గమనం రేటును ఐదులేదా ఆరుశాతంగా నిర్ణయించాలన్న ప్రతిపాదనకు ముఖ్యమంత్రులు స్థూలంగా అమోదించారు గాని అదనపు వనరుల సమీకరణరాష్ట్రాలకు సాధ్యమా అనే విషయంలో తీవ్రమైన అనుమానం వెలిబుచ్చారు.

ప్రజలపై పన్నుల భారం వేయడంలో రాష్ట్రాలు ఇదివరకే గరిష్ఠ స్థాయికి చేరిఉన్నాయని ఆంధ్రప్రదేశ్, మద్రాసు ముఖ్యమంత్రులు శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ అన్నాదురై చెప్పారు.

నాలుగ ప్రణాళిక లక్ష్యాల గురించి రూపొందించిన 50 పేజీల ప్రకటనను కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ తీవ్రంగా విమర్శిస్తూ, ఆ పత్రంలో పోషణలేమి అనే మాట లేకపోవడం బుద్ధిపూర్వకంగా జరిగినదా లేక పొరపాటు జరిగినదా అని ప్రశ్నించారు

బీహార్, మధ్యప్రదేశ్, అస్సామ్, కాశ్మీర్, గుజరాత్ ముఖ్యమంత్రులు కూడా నేటి ఉదయం సమావేశంలో ప్రసంగించారు.

ప్రధాని తమ ప్రసంగంలో దేశాన్ని "దుస్థితిను డి రక్షించడానికి" సంఘటిత కృషి జరగాలని ఉద్బోధించారు. కేంద్రంపై రాష్ట్రాల పోరాటం అనే మాట కొంత కాలం ప్రచారంలోకి వచ్చినది. అలాంటి పోరాటాలవల్ల తద్వారా ఉత్పన్నమయే ఉద్రిక్త పరిస్థితులవల్ల దేశం ఎలా బలపడుతుందో తనకు లోపపడడంలేదని ఆమె అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రులు చిక్కులు ఏమిటో తనకు పూర్తిగా తెలుసుననీ, వారి సహేతుకమైన కోర్కెలను తాను సానుభూతితోపరిశీలించగలనని శ్రీమతి ఇందిరాగాంధీ హామీ యిచ్చారు.

నాలుగవ ప్రణాళికా కాలంతో జాతీయ ఆర్థిక రంగం అభివృద్ధి గమనం రేటును స్పష్టంగా నిర్ణయించుకోవాలనీ, వనరుల సమీకరణ విషయమై అసందిగ్ధమైన నిర్ణయాలు గైకొనాలని ఆమె చెప్పారు

అభివృద్ధి కృషిలో ప్రస్తుత ఘట్టం దృష్ట్యా ఈ సమావేశానికి అత్యంత ప్రాముఖ్య ఉన్నది. ప్రణాళికా సంఘం చేపట్టవలసిన కార్యక్రమాలకుస్థూలంగా రూపం కల్పించడమన్నది జాతీయాభివృద్ధి మండలి బాధ్యత జాతీయాభివృద్ధి మండలి సూచనలు లేనిదే ప్రణాళికా సంఘం వివరణాత్మక కృషిని ప్రారంభించడం సాధ్యం కాదు

జాతీయ ఆర్థిక రంగంలో అభివృద్ధి

మిగతా 2వ పేజీలో)

రాష్ట్రంలో పట్టు పరిశ్రమ అభివృద్ధికి కోటి రూపాయల సహాయం

కేంద్ర బోర్డుకు మంత్రి గురుమూర్తి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 17

రాష్ట్రంలో పట్టు పరిశ్రమ అభివృద్ధికై కోటి రూపాయల సేటాయించాలని పరిశ్రమల శాఖమంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి నేడు కేంద్ర పట్టు పరిశ్రమ బోర్డును కోరారు.

ప్రణాళికేతర కార్యక్రమాల క్రింద ఈ సహాయాన్ని అందజేసినట్లయితే, ఈ పరిశ్రమను విస్తరింపజేసే అవకాశాలు ఎక్కువ అవుతాయని ఆయన అన్నారు

ధనాభావంవల్ల రాష్ట్రంలో పట్టు పరిశ్రమాభివృద్ధి కృషి కుంటువడుతున్నదని, ఈ కృషిని తీవ్రంచేయడానికి రాష్ట్రం ఆర్థికఇబ్బందులు అడ్డువస్తున్నాయని ఆయన అన్నారు.

బోర్డు 34వ సర్వసభ్య సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ మంత్రి పైవిధంగా చెప్పారు. ఈ సమావేశం రెండు రోజులు జరుగుతుంది

రాష్ట్రంలోని పరిశ్రమ అభివృద్ధి చెందడానికి వీలుగా కేంద్రం ఏర్పాటు చేసే వివిధ కార్యక్రమాలు, అధ్యయన యాత్రలలో రాష్ట్ర అధికారులను కూడా చేర్చుకోవాలని ఆయన సూచించారు

పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం చేసిన కృషిని వివరిస్తూ, అనంతపురం, చిత్తూరు, విశాఖపట్టణ జిల్లాలలో పదివేల ఎకరాల భూమిలో మలబరీ సాగు చేయాలని నిర్ణయించినట్టు శ్రీ గురుమూర్తి చెప్పారు.

ఇది చేయగలిగితే 20 లక్షల పట్టు కాయలను పండించవచ్చునని. ఇదిగాక లక్షలాది గ్రామాల ముడివట్టు ఉత్పత్తి చేయదలచామని, ధర్మవరం పట్టు చేనేత వారి తక్షణావసరాలు తీర్చడానికి ఇది అవసరమని ఆయన చెప్పారు.

ప్రస్తుతం వారి అవసరాలు తీర్చడానికి 1.20 లక్షల కిలోగ్రాముల పట్టును బెంగుళూరు మండి తెప్పిస్తున్నామని ఆయన చెప్పారు.

ఈ లక్ష్యాలు సాధించడానికై చేనేత వారిని ప్రోత్సహించడానికి రుణాలు, సబ్సిడీలు ఇవ్వడం అవసరమనీ, ఈ ధనంతో వారు వస్త్రసామగ్రిని, పరికరాలను కొనుక్కోగలరని పరిశ్రమ నడపడానికి ఇక్కడ నిర్మించుకోగలరని ఆయన వివరించారు.

పట్టు పరిశ్రమకు సంబంధించినంత వరకు ఆంధ్రను ప్రత్యేక స్థానమున్నదని రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న పట్టు వస్త్రాలు అన్నివిధాలా మంచివేనని తెమ్మ కొన్నాయానని ఆయన చెప్పారు.

బోర్డు చైర్మన్ శ్రీ ఎమ్. ఎ. రంగస్వామి స్వాగతం చెప్పారు. ఈ సంవత్సరం పట్టువస్త్రాల ఎగుమతి బాగా పెంపొందిందనీ, టస్సరు వస్త్రాల ఎగుమతి మరింత బాగా పెరిగిందని శ్రీ రంగస్వామి చెప్పారు.

జనవరినుండి ఏప్రిల్ వరకు 4.69 లక్షల అమెరికా డాలర్ల విలువగల టస్సరు వస్త్రాలు ఎగుమతి చేశామని ఆయన చెప్పారు.

పెంపరరీ టీచర్ల తొలగింపు పట్ల ఆందోళన

హైదరాబాద్, మే 17 (ఎ.ఎన్.ఎస్)

రాష్ట్రంలోని క్లిష్ట ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా శాశ్వతాధిక ఉపాధ్యాయులందరికీ ఉద్యోగాలను తొలగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలుస్తున్నది

అవసరానికిమించి ఉన్న 14 వేలమంది టీచర్లను యీ విధంగా తొలగించిన వారిస్థానాలలో పరిపుష్టులకూడా తెలుసున్నది.

ప్రభుత్వం గైకొన్న యీ చర్యపట్ల రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘ తీవ్ర ఆందోళన ప్రకటించినది రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ శ్యామసుందర్ ప్రశ్నలు నేడు విద్యాశాఖ కార్యదర్శి శ్రీ రామమూర్తిని, విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ ఎ. బుల్లయ్యను కలుసుకున్నారు ప్రభుత్వ చర్యవల్ల రాగల తీవ్ర పరిణామాలు చిక్కులను గూర్చి వారు అధికారులకు వివరించి చెప్పినట్టు తెలుస్తున్నది

ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు విద్యామంత్రిని, ముఖ్యమంత్రిని కూడా కలుసుకోవాలని పట్టుపడినారు.

ఎ. ఐ. సి. సి. కేంద్ర ఎన్నికల సంఘం పునర్వ్యవస్థీకరణ

పార్టీ నియమావళి సవరణకు యోచన

న్యూఢిల్లీ, మే 17 (పి టి ఐ)

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశం ఇక 15 రోజులలో జరగనున్న సందర్భంగా, ఇక కేంద్ర ఎన్నికల సంఘంలో ఎవరెవరు ఉంటారనే అంశంపై సభ్యులలో ఆలోచనలు ప్రారంభమైనాయి. కేంద్ర ఎన్నికల సంఘంలో ఐదుగురు సభ్యులను ఎ. ఐ. సి. సి ఎన్నుకోవలసి ఉన్నది. మిగిలిన ఇద్దరు సభ్యులను కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డునుండి ఎన్నుకుంటారు.

పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్‌లలో మధ్యావధి ఎన్నికలు జరుగవలసి ఉన్న దృష్ట్యా కేంద్రఎన్నికల సంఘాన్ని పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించారు. ఇందుకు అవసరమైన విధంగా పార్టీ నియమావళిని సవరించాలని కూడా నిర్ణయించారు.

జాతీయాభివృద్ధి మండలి సమావేశం పూర్తయినతరువాతనే ఇక్కడకు వచ్చిన కాంగ్రెసు ముఖ్యమంత్రులతో కూడా యీ విషయాన్ని గూర్చి చర్చలు జరుపుతున్నారు.

గంగా జలాలలో అధిక భాగానికై పాకిస్తాన్ గొంతెమ్మ కోరిక

ఉభయదేశాల నిపుణుల చర్చలలో ప్రతిష్టంభన

న్యూఢిల్లీ, మే 17 (పిటిఐ)

తూర్పుమండలంనదులజిల్లాలనినీరు గంపై భారతపాక్ నిపుణులచర్చలలో ప్రతిష్టంభన ఏర్పడే సూచనలు వ్యక్తమౌతున్నాయి. గంగానదీ జలాలను వినియోగించుకోనే ప్రాజెక్టులపై పెక్కు నూతన ప్రాజెక్టులను నిర్మించాలని తలపెట్టినట్టు పాకిస్తాన్ ప్రతినిధులు నిన్న తెలియజేశారు. నేడా విషయాన్నే వారు పునరుద్ఘాటించడంతో పై అభిప్రాయానికి ఆస్కారం ఏర్పడింది.

1960 నుండి అడపాదడపా చర్చిస్తూ వచ్చిన ప్రాజెక్టులకు అదనంగా ఈ కొత్తప్రాజెక్టులన్నటిని వారు నిర్మించే పక్షంలో వేసవిలో తూర్పుపాకిస్తాన్‌లో ప్రవేశించినప్పటికీ గంగానదిలో ఉండే జలమంతా అంటే 70 వేలక్యూసెక్కులు అవసరమౌతుందని భారతీయ నిపుణుల అంచనా వేశారు

పాకిస్తాన్ కొత్తగా తెలిపిన ఈ కోర్కెలను పరిశీలించడానికి భారత దేశం అంగీకరించింది చేటితోనేముగియవలసిఉన్న ఈ చర్చలు మరి రెండు, మూడు రోజుల పాటు కొనసాగవలసిన అవశ్యకత ఏర్పడినది

అయితే పాకిస్తాన్ హిరణ్యాక్ష వరాలను భారతదేశం అంగీకరించి ప్రసక్తే లేదని అభిజ్ఞ వర్గాలవారు అంటున్నారు. పాకిస్తాన్ అడిగినట్టు ఈ దేరటమంటే మరిం తలపెట్టి నిర్మిస్తున్న ఫరాక్కా బరాజ్‌ని ఇంతటితో నడలేయవలసి వస్తుంది.

పాకిస్తాన్ కోర్కెలను చూస్తుంటే వారికి కావలసింది సమస్యా పరిష్కారమా లేక మరో రాజకీయ వివాదాన్ని రేకెత్తించడమా అనే సంశయం భారత ప్రతినిధి వర్గానికి కలిగింది.

గంగానది 1270 మైళ్ళ దూరం మన దేశంలో నుండి ప్రవహిస్తున్నది భారత జలాలలో 40 శాతం లేక 20 కోట్ల మంది గంగానదీ పరివాహ ప్రదేశాలలో నివసిస్తున్నారు. మరి తూర్పు పాకిస్తాన్‌లో ఆ నది ప్రవాహం 100 మైళ్ళుమాత్రమే ఉన్నది. తూర్పు పాకిస్తాన్‌లో గంగానదీ తీరంలో నివసించే జనాభా 170 లక్షలు మాత్రమే

భారతదేశపు నదులలో ప్రవహించే మొత్తం జలంలో సమానమైన మేరకు గంగా నదీజలం తమకు కావాలని పాకిస్తాన్ వాదిస్తున్నదంటే వారి కోర్కె ఎంత విపరీతంగా ఉన్నదో విదితమౌతుంది.

వార్సా నాటో రక్షణ కూటాల రద్దుకు రుమేనియా సూచన

బోరిడోవా (రుమేనియా), మే 17

యూరప్‌లో సుస్థిరంగా శాంతి భద్రతలు నెలకొల్పడానికై వార్సా, నాటో రక్షణ కూటాలను రద్దు చేయాలని రుమేనియా అధ్యక్షుడు నికోలేసీయాస్కో నేడు తిరిగి విజ్ఞప్తి చేశారు.

ప్రెస్ అధ్యక్షుడు డిగాల్ ఇక్కడికి వచ్చిన సందర్భంగా జరిగిన పౌరసభలో స్వాగతం చెబుతూ రుమేనియా అధ్యక్షుడు పై విధంగా అన్నారు.

గయ సమీపంలో గూడ్స్ ట్రెయిన్ ఆపి ధాన్యం దోపిడీ

గయ, మే 17 (పి.టి ఐ)

ఇక్కడకు సుమారు 22 మైళ్ళలో గల పహార్‌పూర్, గుర్పా రైల్వే స్టేషన్ల మధ్య గూడ్స్ ట్రెయిన్‌ను ఆపి, సుమారు 200 మంది, ఆహార ధాన్యాలను దోచుకున్నారని అధికారికంగా తెలియ వచ్చినది.

రైల్వే రక్షణదళం సభ్యులు నలుగురు దోపిడిదార్లను అడ్డగించగా వారిపై దౌర్జన్యం చేసారు.

రైల్వే రక్షణదళం నిబ్బంది చివరకు ఏడుగురు దోపిడిదార్లను మాత్రం నిర్బంధించారు రైల్వే పోలీసులకుభాగా గాయాలు తగిలాయి.

పారిస్ చర్చలు కొనసాగింపు

హానోయ్ ప్రతినిధివర్గం ప్రకటన

పారిస్, మే 17 (ఎ. పి)

అమెరికాలో రెండు రోజులు జాము జరిపిన చర్చలలో ఉభయపక్షాలు పరిశీలించిన అంశమేమీ లేదని పారిస్ సమావేశంలో పాల్గొంటున్న ఉత్తర వియత్నామ్ బృందం అధికార ప్రతినిధి వేడిక్కడ ప్రకటించారు.

అయినా తమ ప్రతినిధివర్గం చర్చలు కొనసాగిస్తుందని ఆయన తెలిపారు.

బహిరంగ ప్రకటనలు చేయడానికి మారుగా గుట్టుగా సమాలోచనలు జరగాలని అమెరికా కోరుతున్నదనీ, అట్టి పద్ధతికి తామింకా సంసిద్ధంగా లేమని ఆయన తెలిపారు.

ఏమైనా వాదోపవాదాలు కొన్ని వారాల తరబడి కొనసాగకతప్పదనే అభిప్రాయం దీనివల్ల బలపడుతున్నది.

ఉత్తర వియత్నామ్‌పై బాంబు దాడులను, తదితర సైనికచర్యలనిన్నటి వి అమెరికా నిలిపివేసే పక్షంలో వియత్నామ్ సమస్య రాజకీయ పరిష్కారంపై చర్చలు ప్రారంభించడానికి తాముసిద్ధమేనని ఆయన తెలిపారు.

బర్మా తుపానులో మృతుల సంఖ్య వెయ్యికి పైబడిన సూచన

రంగూన్, మే 17 (రాయిటర్)

బర్మా తుపానులో మృతుల సంఖ్య వెయ్యికి పై బడినదనీ, 16 వేల కుటుంబాల వారు నిర్వాసితులైనవారని వివిధ ప్రాంతాలనుండి అందినసమాచారాలవల్ల తెలిసింది.

ఇంతవరకు అధికారపూర్వకంగా అందిన సమాచారం ప్రకారం 1078 మంది మరణించారు. పూర్తి సమాచారం అందితే మృతుల సంఖ్య ఇంకా పెరగవచ్చు.

హర్యానా లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీనాయకుని ఎన్నికకు 19 న ఢిల్లీలో సమావేశం

శాసన సభ్యుడినే ఎంపిక చేయాలని పార్లమెంటరీ బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, మే 17 (పి. టి ఐ.)

హర్యానా రాష్ట్రశాసన సభకు మాతనంగా ఎన్నికైన కాంగ్రెసు సభ్యులు "తమలో ఒకరిని" నాయకుడుగా ఎన్నుకోవడానికై మే 19వ తేదీ ఆదివారం నాడు ఇక్కడ సమావేశం కానున్నారు

ఎ. ఐ. సి. సి. కార్యాలయంలో ఉదయం 9 గంటలకు జరిగే ఈ సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప అధ్యక్షత వహిస్తారు.

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు నేటి సాయంకాలం ఈ విధంగా నిర్ణయం గైకొన్నది

శాసన సభ్యుడుకాని వ్యక్తిని నాయకుడుగా ఎన్నుకొనరాదని 1967 ఫిబ్రవరి 27వ తేదీన గైకొన్న నిర్ణయానికి అనుగుణంగా ఈ నిర్ణయం జరిగినది

పార్లమెంటరీ బోర్డు పంజాబ్ పరిస్థితిని కూడా సంగ్రహంగా సమీక్షించినది పంజాబ్ ప్రభుత్వం అప్పీలుపై సుప్రీంకోర్టు తీర్పు చెప్పేవరకూ అలీ మంత్రివర్గానికి మద్దతు కొనసాగించాలని బోర్డు నిర్ణయించినది

హర్యానా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీనాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరుగుతుందని ఆశిస్తున్నామనీ తరువాత శ్రీ నిజలింగప్ప విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

లోగడ పంజాబ్ పార్టీ నాయకుడుగా శ్రీ రామ్‌కిషన్ ఎన్నికైనప్పుడు చేసినట్టు ఈసారి హర్యానా నాయకుని ఎన్నిక జరగడానికి ముందు అధిష్ఠాన వర్గం అభిమతమేమిటో చెబుతారా అని ప్రశ్నించగా "లేదు" అని ఆయన సమాధానమిచ్చారు.

ఎవరికి మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నదో తెలుసుకోవడానికి సభ్యుల అభిప్రాయాలు జరగవచ్చునని ఆయన మరొక ప్రశ్నకు సమాధానంగా సూచించారు.

సెర్చిలైట్ పత్రిక సిబ్బంది సమ్మె విరమణ

పాట్నా, మే 17 (పి టి ఐ)

సెర్చిలైట్, ప్రదీప్ పత్రికల సిబ్బంది గత 56 రోజులుగా సాగిస్తున్న సమ్మె విరమించారు, మే నెల 15వ తేదీ నుండి నెలకు 15 రూపాయల చొప్పున అర్జన్సీ స్టైపెండ్ సిబ్బందికి ఇవ్వడానికి యాజమాన్య సంఘ నిర్వాహకులు అంగీకరించడమే దీనికి కారణం.

సిబ్బంది సమ్మెకాలంలో ఆ పత్రికలు ప్రచురణ నిలిపివేయడం జరిగింది.

అస్సామ్‌పై నిర్ణయం వాయిదాపడే సూచన

న్యూఢిల్లీ, మే 17 (పిటిఐ)

అస్సామ్ పునర్వ్యవస్థీకరణపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ప్రధాని ఇందిరాగాంధీ ఆగ్నేయ ఆసియా పర్యటన ముగించుకొని వచ్చేవరకు వాయిదా పడడం తథ్యమని తెలుస్తున్నది

కేంద్ర మంత్రివర్గ సమావేశంలోను కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు సమావేశంలోను నేడీవిషయం ప్రస్తావనకు వచ్చినట్టు తెలుస్తున్నది ఈ రెండు సందర్భాలలోను ప్రభుత్వ ప్రతిపాదనలలోని కొన్ని అంశాలపై ఏకాభిప్రాయం కుదరలేదనీ, సమగ్రమైన చర్చ అవసరమని భావించడం జరిగినదని తెలుస్తున్నది.

రాష్ట్రపతి పదవీకాలం పొడిగింపు

రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, మే 17 (పి టి ఐ)

రాష్ట్రపతి పదవీకాలం పొడిగింపు రాజ్యాంగ సవరణ బిల్లు నేడు పార్లమెంటు ఉభయసభలు ఆమోదించినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రపతి పదవీకాలం ఆరు నెలలు పొడిగించడానికి ఉద్దేశించిన ఈ బిల్లు ఆమోదం పొందడానికి ఇరుసభలలో ఉపస్థితులై ఓటు చేసిన సభ్యులలో మూడవ వంతు మెజారిటీ అవసరమైనదని తెలుస్తున్నది.

ట్రక్కు పడిపోవడంలో పదిమంది మరణం

చండీగఢ్, మే 17 పిటిఐ

నిన్నరాత్రి దేరా బాబా– రాయ్‌పూర్ రోడ్డుపై ఖిరీగ్రామంవద్ద ఒక ప్రయాణికుల ట్రక్కు పడిపోవడానికి గురయి పదిమంది మరణించారు 30 మంది గాయపడ్డారు. ప్రమాదస్థలం హర్యానా రాష్ట్రంలో ఉన్నది.

కల్వాని యోజక వర్గంనుండి అసెంబ్లీకి ఎన్నికైన హిషేరీలాల్‌ను ఓడగొడానికి పెడుతున్న 90 ట్రక్కులలో ఒకటి ప్రమాదానికి గురయింది. ఒక పన్నెండేళ్ళ కుర్రవాడితోసహా మొత్తం ఐదుగురు అక్కడికక్కడ మరణించారు.

కృష్ణానదీ ముఖద్వారం వద్ద 'సుకన్య' నౌక ఒడ్డుపట్టిన ఉదంతం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 17

గుంటూరుజిల్లా నిజాంపట్నం సముద్రతీరం నిమిషలోని కృష్ణానదీ ముఖద్వారంవద్ద మత్స్య నౌక ఒడ్డుపట్టినట్టు నేడు ఇక్కడికి అధికార వార్త అందింది.

మానవ వికాసం లక్ష్యంగా విద్యాభివృద్ధి ప్రణాళికల రచన

రాష్ట్రపతిజాకిర్ హుసేన్ ఉద్బోధ

పూనా, మే 17 (పిటిఐ)

విద్యాభివృద్ధికై మనం రూపొందించుకొంటోయే ప్రణాళికలన్నిటిలోనూ మానవవికాసానికి అత్యధిక ప్రాముఖ్య ఇవ్వాలని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేడు చెప్పారు.

దురదృష్టవశాత్తు మన విద్యాభివృద్ధి ప్రణాళికలలో ఖర్చుకు ప్రాధాన్యంకూడా వివిధరకాల లక్ష్యాలను పెద పెద్ద అంకెలలో నిర్ణయించుకోవడం జరుగుతున్నదని, దీనివల్ల విద్యకు ఆత్మ వంటిదైన మానవవికాసం కలుగకుండా పోతున్నదని ఆయన చెప్పారు

భండార్కర్ ప్రాచ్యపరిశోధన సంస్థ స్వర్ణోత్సవాలకు చేటి సాయంకాలం అధ్యక్షత వహిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

బొంబాయికి రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ రాక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 17

బొంబాయి మే 17 (పి. టి. ఐ)

బొంబాయి నగరంలో రెండు రోజులు గడిపేందుకై రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ పూనాను డిసెంబర్‌కిక్కడికి వచ్చారు మహారాష్ట్ర గవర్నర్, మంత్రులు ఆయనకు స్వాగతమిచ్చారు.

కమిటీల ఎన్నికకై ఏర్పాటైన కార్పొరేషన్ సమావేశం కోరంలేక వాయిదా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 17

ఐదు ప్రత్యేక ఉపసంఘాలను ఒక శాశ్వతాధిక ఉపసంఘాన్ని ఎన్నుకోవడానికై నేడు సమావేశమైన హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కోరం లేక వాయిదా పడినది.

కాంగ్రెసు సభ్యులు సమ అభ్యర్థులను ప్రతిపాదించిన సభ్యులు బలపరచిన సభ్యులు నిలబందనలలో పేర్కొన్న విధంగా సభలో హాజరుకానందువల్ల ఇద్దరుకూడా సభకు హాజరు కాలేదని తెలియడంతో కాంగ్రెసు సభ్యులందరూ మరి ఇరవాట పరిస్థితిలో పడ్డారు. కాంగ్రెసు సభ్యులందరూ వెంటనే సభను డి బయటకు వెళ్ళిపోయారు.

వర్క్స్ కమిటీ, రెవిన్యూ కమిటీ, లైసెన్సులు మార్కెట్లకమిటీ, ఆరోగ్య విద్యా కార్మిక వ్యవహారాల కమిటీ, ప్రణాళిక, అభివృద్ధి మురికి వాడల నిర్మూలన, న్యాయ వ్యవహారాలకమిటీ సహాయక చర్యల శాశ్వతాధిక సంమానికి నేడు ఎన్నికలు జరుగవలసి ఉన్నది.

మునిసిపల్ కాంగ్రెసు పార్టీ సభ్యులు కొందరు వెంటనే పార్టీ సమావేశం ఏర్పాటు కావలసినదిగా కోరినట్టు తెలుస్తున్నది, అభ్యర్థులను ప్రతిపాదించిన వారు బలపరిచిన వారు మునిసిపల్ కార్పొరేషన్ సమావేశానికి ఎందుకు హాజరు కాలేదో తెలుసుకోవాలని వారి కోరారు

వర్క్స్ కమిటీ 16 స్థానాలకు పోటీ చేసిన 29 మంది సభ్యులపేరు మేయర్ చదివారు. ప్రతిపాదకులు శ్రీ లక్ష్మీనారాయణ సభలో లేకఉన్నారు అయితే అభ్యర్థులను బలపరిచిన శ్రీ ఎం. ఎ. పక్కూర్ సభకు హాజరు కాలేదు.

సభానిబంధనల ప్రకారం అభ్యర్థులను బలపరిచేవ్యక్తి సభలో లేకపోయినట్లైతే ఆ నామినేషన్లన్నీ తిరస్కరించబడతాయని పోలీసు సభ్యులు శ్రీ దేవేందర్ పురి గోస్వామి అన్నారు,

మరో ఉపసంహానికి పోటీచేసే అభ్యర్థులను బలపరచవలసిన సభ్యుడు, ప్రతిపాదించవలసిన సభ్యుడు ఇద్దరుకూడా సభకు హాజరు కాలేదని తెలియడంతో కాంగ్రెసు సభ్యులందరూ మరి ఇరకాట పరిస్థితిలో పడ్డారు. కాంగ్రెసు సభ్యులందరూ వెంటనే సభను డి బయటకు వెళ్ళిపోయారు.

సభానిబంధనల ప్రకారం ఉపసంహారాలు ఎన్నికలకు ఇప్పుడు మళ్లీ నామినేషన్లు నిలువవలసి ఉన్నది

'పూబ్లో' సమస్యపై రాజీ పడిరే సూచన

వాషింగ్టన్, మే 17 (రాయిటర్)

గూ

పంచాంగం

శనివారం మే 18

వ్యయనామ సంవత్సర వైశాఖ కృష్ణ పంచమి శాత్రి గం. 11-24 నిముల వరకు. తదుపరి అష్టమి శ్రవణం మధ్యాహ్నం గం. 2-14 నిముల వరకు. తర్వాత ధనిష్ఠ వర్జ్యం సాయంత్రం గం. 6-17 నిముల నుండి గం. 7-54 నిముల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్వాస్థ్యలేమికూ, శృంగారంగ సంబంధ విషయములకూ, గృహనవీకరణయందు మార్పులకూ, వ్యాపార సంబంధ విషయములకూ శుభము.

మధ్యాహ్న సాయంసమయములు బహిరంగ సభలకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్వాస్థ్యలేమికూ, వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ శుభము.

వ్యాపార రంగం:- వెండి బంగారములు, యథాతథముగా నుండును. పూలెలు మూసెంబలు, ప్రత్తి, ఆవనూనె, స్టాకులు, షేర్లధర హెచ్చును.

ఆంధ్రభూమి

శనివారం, 18 మే 68

హక్కులు: సాంఘిక బాధ్యతలు

వైనకటికి ఒక మాజీ ఐ. సి. యస్ ఆఫీసరు ఇండియా ప్రభుత్వం లోని 'రెడ్‌టేప్' వ్యవహారాలను వర్ణిస్తూ చాలాకాలం క్రితం ఒక వ్యాసం ప్రకటించారు. ఒక పేద బడిపంతులు ఒక జిల్లానుండి యింకొక జిల్లాకు బదిలీ చేయబడ్డాడట. నెలమధ్యలో బదిలీ జరిగిందనే కారణంగా, వదిలినచోట పనిచేసినరోజులకు జీతం ఎవరివ్వాలనే ధర్మసందేహం తేలక ఆరోజులకు ఆయన జీతం ముట్టలేదు. అందరికీ అర్జీలు పెట్టుకున్నాడు. మొగోవిసే నాథుడు లేడు. దానికి సంబంధించిన కాగితాలు ఎనిమిది సంవత్సరాలపాటు అన్ని ఆఫీసులూ తిరిగాయిగాని ప్రయోజనం లేకపోయింది. ఈలోపుగా ఆ పేద బడిపంతులు రిటైరై నాడు. అప్పటి జాకీ మాత్రం రాలేదు. ఏవేవో 'ఆడిట్' అక్షేపణలు వచ్చాయి. పై ఐ. సి. యస్. ఆఫీసరు సన్నిధికి అత్యవసరఫైలువచ్చినందుకే ఆయనకు ప్రాణం విసిగి జీతంజాకీ పదహారు రూపాయలు చిల్లర తన స్వంతడబ్బుతీసి మనియార్డరు చేసేసూ అంతటితో ఆ ఫైలు ముగించాడట.

అవి సామ్రాజ్యవాద నిరంకుశులైన బ్రిటిష్‌వారి పాలిటి ప్రభుత్వపు రోజులనుకుందాం. ఇవి స్వచ్ఛమైన ఆవుపాలువంటి కాంగ్రెసు నల్లదొరలు పరిపాలన రోజులు

ఇంకొక "రూలు" ఉన్నది ఒక లేడీడాక్టర్ స్వానుభవంగా చెప్పిన కథనం పెన్షనరు సర్టిఫికేటుకోసం "ఫలానా డిసెంబరులో ఫలానా పెన్షనరు బతికే ఉన్నాడు" అని మెడికల్ ఆఫీసరు సర్టిఫికేటు యివ్వాలి అంతవరకూ బాగానేవుంది. అలాంటి సర్టిఫికేటు పట్టుకెళ్లిన ఒక రిటైర్డు ఉద్యోగి కొద్దిరోజులు పోయాక మళ్ళీ తిరిగివచ్చి నేను ఆ క్రితం నవంబరులోకూడా బతికున్నట్లు యింకో సర్టిఫికేటు యిప్పించండి!" అన్నాడట "అదేమిటండీ! డిసెంబరు నెలాఖరుదాకా బతికున్నట్లు రాసిచ్చానుగదా! నవంబరులో బతికి వుండనిదీ తరువాత నెల డిసెంబరులో ఎలా బతికి వుంటారూ?" అని ఆమె ప్రశ్నిస్తే. "అలా ఒప్పుకోరండి రూల్సు అంతే! మీరిచ్చిన సర్టిఫికేటు డిసెంబరుకే ఆ క్రితంనెల బతికివున్నట్లు యింకో సర్టిఫికేటు కావాలన్నారు!" అన్నాడట ఇదీ వాస్తవికత. జీవితంతో పాటికి ముప్పై సంవత్సరాలు సర్కారు నౌఖరీలో పెన్షన్ పెట్టిన తర్వాత పెన్షనర్లపట్ల యింకా పెన్షను తీసుకునే వయస్సురాని ఉద్యోగులు ప్రదర్శించే వైఖరి అదీ రేపోమాపో తమకూ అదేగతి పడుతుందనే ఆలోచనకూడా వుండదు వాళ్లకి కుర్చీలో కుర్చున్నంతసేపూ అలా అధికారం చేలాయించి తమ అధికారపు పరిధిలోకి వచ్చినవాళ్ల నందరినీ ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించవలసిందే. బెంచీమీదకూర్చున్న ధనేదారయేది కర్రకుర్చీలో కూర్చున్న ఎస్. జి. వో. అయేది కుషన్‌మీద కూర్చున్న గెజిటెడ్ ఆఫీసరయేది అందరికీ అదే ధోరణి. ఫైళ్లు వాళ్లకి ఉత్తరాగారాలవలె కనబడతాయిగాని బతికివున్న మనుషుల సమస్యలవలె గోచరించవు. కాగితాలకు మనుషుల్ని బలి వేయడం ఒక్కటే వాళ్లకు తెలుసు. కాగితాలకు మనుషుల్ని బలి వేస్తారుగాని. మనుషుల సదుపాయంకోసం కాగితాలు పుట్టాయని గ్రహించరు. బాడ్మింటన్ ఒంతివలె కాగితాలు అటూ యిటూ తిరుగుతుంటాయి. ఎప్పటికీ నిర్ణయాలు జరగవు

మన ఉద్యోగులతో సాంఘిక చైతన్యం ఉన్నవారు చాలా ఎక్కువ. ప్రతివిషయంలోనూ వాళ్లవైఖరి ఎప్పుడూ నెగెటివ్‌గా ఉంటుంది. అంటే "నేతి నేతి" వ్యవహారం. రైల్వేస్టేషను దగ్గరికివెళితే "నువ్వు టిక్కట్టు ఎలాకొంటావో చూస్తానుగా!" అన్నట్లుగా వ్యవహరిస్తారు. అక్కడ సిబ్బందీ. "అయ్యా! ఈ పోర్టుఫోలియో బుక్ చేసి పెట్టండి." అంటే "వీల్లేదు కుదరదు. ఎడ్రసు సరిగా లేదు. పార్సిల్ సరిగా పూర్తిచెయ్యలేదు." అంటాడు ఉద్యోగి. అసేసి అటు తిరిగియింకేదో పనిచూసుకుంటాడు. లేదా సాటి ఉద్యోగితో బాతాఖానీ వేసుకుంటాడు.

"పోనీ ఎలా పూర్తిచేస్తే సరిగ్గా ఉంటుందో చెప్పండి!" అంటే "అవన్నీ చెప్పడానికి నాకు తీరిక లేదు." అంటాడు తన దగ్గరికివచ్చినవాడు లేదా కిటికీకి అవతల నించున్నవాడు. తన ప్రత్యర్థి అని వాళ్ల ఉద్దేశం.

"యథారాజా తథా ప్రజా" అని మార్చుకుంటే, తెల్లదొరలు వెళ్లిపోయి మన నల్లదొరలుకూడా తెల్లదొరల పోకడలనే అనుకరిస్తున్నారు కాంగ్రెసు మంత్రుల పర్యటనలు ప్రత్యక్షంగా చూసినవారికి వెనకటి తెల్లగవర్నరు హోదా జ్ఞప్తికి వస్తుంది. తాము ప్రజాప్రతినిధులమనే పరిజ్ఞాన నాయకులకే లేనప్పుడు తాము పబ్లిక్ సర్వెంట్లమనే పరిజ్ఞానం ఉద్యోగులకెలా వస్తుంది? ఉభయులూకలిసి ప్రజలకు యజమానులుగా తయారైనారు. అథవా ఒకవేళ ఉద్యోగుల ప్రవర్తన గురించి ప్రజలనుండి విమర్శలు బయలుదేరినా. ఐనవేళా కానివేళా వాళ్లను వెనకవేసుకురావటమేతప్ప ఉద్యోగులు మన స్వతత్వంలో, ప్రవర్తనలో మార్పుతెచ్చే ప్రయత్నం కాంగ్రెసు పాలకులు అసలుచెయ్యరు. సోషలిస్టు సమాజం అంటూ ఎంతో అర్భాటం చేసినా సాంఘిక చైతన్యమేలేని ప్రభుత్వయంత్రాంగం యిలా ఉన్నన్నాళ్లు అన్ని ప్రయత్నాలూ ఇల్లెడలో నీళ్లు తోడినట్లే వ్యర్థమవుతాయి.

తెలంగాణా వైద్యులకు ఆంధ్ర రిజిస్ట్రేషన్ సౌకర్యాలకై విజ్ఞప్తి

హైదరాబాద్, మే 17

ఆంధ్ర ఆయుర్వేద హోమియోపతి చట్టం వల్ల ఆంధ్రప్రాంత వైద్యులకు లభించిన సౌకర్యాలు ఆంధ్రప్రదేశ్ అవతరించి దశాబ్దం గడచినా తెలంగాణా ప్రాంత వైద్యులకుసమకూర్చకపోవడం పట్ల నగరంలోని ఇండియన్ మెడిసిన్ అకాడమీవారాన్ని వ్యక్తపరచినది. జూన్ నెలలో తెలంగాణా ప్రాంత ఆయుర్వేదవైద్యుల కన్వెన్షన్‌ను రాజధానిలో జరుపుటకు ఇండియన్ మెడిసిన్ అకాడమీవారు నిర్ణయించారు.

చార్‌మినార్ చౌరాసావద్దగల శ్రీ దన్వంతరి నిలయంలో డాక్టర్. కె. సత్యనారాయణస్వామి అధ్యక్షతన మొన్న ఇండియన్ మెడిసిన్ అకాడమీ వారి సమావేశం జరిగింది. నగరంలోని పలువురు వైద్యప్రముఖులు ఈ సమావేశానికి విచ్చేశారు

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ సత్యనారాయణస్వామి తమ ప్రసంగంలో ఇండియన్ మెడిసిన్ అకాడమీ 1966 నాటనుండి చేపట్టిన ప్రగతి కార్యక్రమాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత తెలంగాణా ప్రాంతం కాదావు 12వేలమంది ఆయుర్వేద వైద్యులు ఆంధ్రప్రాంతంలో ఆయుర్వేద వైద్యులకు గల సౌకర్యాలు వర్తింపజేయక పోవడం పట్ల విచారాన్ని వ్యక్తపరిచారు. ఒకే ప్రభుత్వంలో విలీనపట్టాలు అమలు జరుగుతుండటం, అందువల్ల ఒకప్రాంతం వారికిఉన్న సౌకర్యాలు మరొకప్రాంతం వారికి లేకపోవటంవల్ల తెలంగాణా ప్రాంత ఆయుర్వేద వైద్యులు నిరాశనిరుత్సాహ పరిపాలనవాటి కాలంలో నూరిరిగానే అభివృద్ధిలేక వెనుక బడి ఉన్నారని అన్నారు. 50 సంవత్సరాలు దాటిన వయస్సుగల ప్రతిఆయుర్వేద వైద్యునికి పరీక్షలేకుండా ఆంధ్రప్రాంతంలో రిజిస్టర్ చేస్తున్నట్లుగానే తెలంగాణాప్రాంతంలోని వారిని రిజిస్టర్ చేయాలి ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్, ట్రాన్స్‌ఫర్ రిజిస్ట్రేషన్ తెలంగాణాప్రాంత వైద్యులకుకూడా అనుసరించితే ఈ ప్రాంతంలోకూడా రిజిస్ట్రేషన్ పొందిన వైద్యులసంఖ్య 2500 నుండి 12 వేలవరకు పెరిగి ఆంధ్రదేశాయలనిచ్చు ప్రాంతాలలో సమంగా వైద్యులనమోదు జరుగుతుందని, శ్రీ సత్యనారాయణస్వామి అన్నారు.

సమావేశానికి విచ్చేసిన పలువురు ఆయుర్వేదవైద్యులు తెలంగాణా ప్రాంతంలో ముఖ్యంగా రాజధాని నగరంలో ఒక ఆయుర్వేద మాసపత్రిక నిర్వహించబడాలని, జూన్ నెలలో తెలంగాణా ప్రాంత ఆయుర్వేద వైద్యుల కన్వెన్షన్ జరపాలని, తీర్మానించారు.

మరొక తీర్మానంలో రాష్ట్రప్రభుత్వం ఆయుర్వేద వైద్య విధానంపట్ల పక్షపాతిత్వ ప్రేమను కనబరుస్తున్నదని, ఇందుకు నిదర్శనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణతాటమంది నేటివరకు రాష్ట్రంలో ఎన్నెన్నో మెడికల్ కాలేజీలు కొట్లకొంది రూపాయలఖర్చుతో నెలకొల్పబడినవని కాని ఈప్రభుత్వం తెలంగాణా ప్రాంతంలోని ఏకైక ఆయుర్వేద కాలేజీని ప్రారంభించకపోగా రాజధాని నగరంలో, వరంగల్లులో ఉన్న కాలేజీలకు సహాయం నిరాకరించిన వసతివసతుల కల్పించకపోవడంపట్ల విచారాన్ని వ్యక్తపరుస్తూ, నిజామాబాద్ మహబూబ్ నగర్ జిల్లాలలో ఆయుర్వేద కాలేజీలను ప్రభుత్వం ప్రారంభించాలని ఈ సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

పైద్య శ్రీ పండిత మల్లావరుల చక్రపాణిగారి ధన్యవాదములతో సమావేశం ముగిసినది.

గాంధీ శతజయంతి ఉత్సవాలకై మెదక్‌లో నిధి సేకరణ

సంగారెడ్డి, మే 17

మెదక్ జిల్లాలో గాంధీజీ శతజయంతి ఉత్సవాల కార్యక్రమ నిర్వహణకు పదివేల రూపాయలు సేకరించాలని ఆంధ్ర మహిళాసభ మెదక్‌జిల్లా విభాగపు వారు నిర్ణయించారు. ఈ సందర్భంలో జరిగినసమావేశానికిజిల్లా ఆంధ్రమహిళా సభ విభాగం అధ్యక్షురాలు శ్రీమతి వి. గాయత్రి రామారావు అధ్యక్షత వహిస్తూ ఈ మొత్తాన్ని త్వరలో సేకరించడానికి జిల్లాలోని మహిళాసంస్థలు, వ్యక్తులు పూనుకోవాలని ఈకార్యక్రమమునకై సేకరించే పది వేల రూపాయల మొత్తమునకు సమంగా మరొక పదివేల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందనియు, కస్తూరిబా, గాంధీజీల ఆశయాలకనుగుణ్యంగా జిల్లాలో బాల బాలికల సంక్షేమార్థము ఈ మొత్తము వ్యయపరచబడుతుందని చెప్పారు.

జిల్లా పరిషత్తు సభ్యులు శ్రీమతులు కె. పద్మాబాయి, ఇ. సద్గుణవతి; జహీరాబాదు మహిళామండలి ప్రతినిధి శ్రీమతి సుగుణ, జిల్లా స్త్రీ శిశుసంక్షేమ శాఖాధికారిణి కుమారి లక్ష్మి కాంత, ఆంధ్రమహిళాసభ ప్రతినిధి కుమారి ఎస్. రుక్మిణి ఈ సమావేశంలో ప్రసంగించారు.

బీటిల్స్ పట్ల మహేశ్ యోగి వాత్సల్యం

వాలియుడ్, మే 17 (ఎ. పి)

"వీ బెలీవ్ ఇన్ మహేశ్ యోగీ, వాళ్లు వాకు ప్రేమపాత్రులు. ధ్యానం చేసినంత కాలం వాళ్ళు నా వాళ్లే" అని మహర్షి మహేశ్ యోగి నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో అన్నారు.

మహేశ్ యోగి తీసికొన్న పోర్ట్ స్టారీ ఇంటర్నేషనల్ అని చలన చిత్ర సంస్థ చిత్రీకరిస్తున్నది షూటింగ్ సందర్భంగా ఆయన ఇక్కడికి వచ్చారు కుర్చీలో కూర్చొని తన్మయత్వంతో కళ్లలోని నీళ్లు, నునుపు రంగు గుబురు గుబురు గుబ్బాన్ని అటూ ఇటూ త్రిప్పుతూ మహేశ్ యోగి విలేకరులప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

"మహేశ్ యోగితో తగ తెవలు చేసుకోన్నాము. ఐతే ధ్యానం లోతులో నలు మట్టుకు మాను కొన్నాము" అని బీటిల్స్ తీసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ మహేశ్ యోగి తనకు బీటిల్స్ పైగల వాత్సల్యాన్ని వ్యక్తపరిచారు

నేని సినిమాలో ఉన్నందుకు ఏమీ తీసుకోవడం లేదు. ఇలా చక్కువ మంది ప్రజలకు నా సందేశం ఇవ్వడానికే సినిమా విషయంలో ఇష్టపడ్డాను"

ఒక్కరుబోను ఈ సినిమా వల్ల వచ్చిన లాభాలలో సగం డబ్బు ఇంటర్నేషనల్ మెడిటేషన్ సొసైటీకి ఇవ్వాలని నిర్ణయించారని ప్రతినిధి ఒకరు చెప్పి వెళ్లిపోయారు.

ఇంటర్నేషనల్ మెడిటేషన్ సొసైటీని మహేశ్ యోగి భారత దేశంలో స్థాపించారు.

తెలుగు సాహిత్యంపై మాధ్యమ్ పత్రిక ప్రత్యేక సంచిక

సికింద్రాబాద్, మే 17

తెలుగు సాహిత్యంపై "మాధ్యమ్" పత్రిక ప్రచురించిన ప్రత్యేక సంచికను ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ వి. గోపాల రెడ్డి ఆవిష్కరించారు.

తెలుగు సాహిత్యంలోని వివిధ విభాగాలపై సుప్రసిద్ధ తెలుగు రచయితలు, విమర్శకులు వ్రాసినవ్యాసాలు. వ్యాసాలు హిందీ అనువాదాలను ఈ సంచికలో పొందుపరిచారు.

సి. వి. రావు సంపుటీకరించిన ఈ సంచికను హిందీ సాహిత్య సమ్మేళన్ ప్రచురించినది.

విశిష్టకృషి చేసిన అధ్యాపకులకు సహాయ కార్యక్రమం

న్యూఢిల్లీ, మే 17

మానవవిజ్ఞాన శాస్త్రాలలోనూ సాంఘిక శాస్త్రాలలోనూ పరిశోధనలు జరపడానికి తేరా విశిష్టమైన కృషి జరపడానికి పూనుకున్నకళాశాలల విశ్వవిద్యాలయాల అధ్యాపకులకు ధన సహాయం చేయడానికి సంబంధించిన పథకంమేరకు 1968-69 సంవత్సరంలో మొదటిదఫాగా ఎన్నికచేసిన 160మంది అధ్యాపకులకోసం 1,01,400 రూపాయలు గ్రాంటుగా ఇవ్వడానికి విశ్వవిద్యాలయాల ద్రవ్య సహాయక సంస్థ అమోదం తెలిపింది.

ఇదివరకంటె ఎక్కువ మంది మహిళలు

చండీగఢ్, మే 17 (యుఎన్ఐ)

హర్యానా కొత్త అసెంబ్లీలో రద్దయిన అసెంబ్లీలో కంటె ఎక్కువ మంది స్త్రీలు ఉంటారు.

రద్దయిన అసెంబ్లీలో ఐదుగురు స్త్రీలు మాత్రమే ఉండగా కొత్తగా ఎన్నికైన అసెంబ్లీలో ఏడుగురు స్త్రీలు ఉంటారు. ఎన్నికలలో పోటీచేసిన 10 మంది మహిళలలో ఏడుగురు కాంగ్రెసు వారుకాగా ఇద్దరు విశాల హర్యానా పార్టీకి చెందిన వారు.

ప్రధానితో బౌల్స్ సమావేశం

న్యూఢిల్లీ, మే 17 (యుఎన్ఐ)

అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ నేడు ప్రధాని ఇందిరాగాంధీని కలుసుకున్నారు. బౌల్స్ త్వరలోనే రెండు నెలలు గడపడం కోసం అమెరికా వెడుతున్నారు.

అభివృద్ధి మండలి సమావేశం

(1వ పేజీ తరువాయి)

గమనం రేటును నిర్ణయించడం ఈ సమావేశ ప్రధాన కర్తవ్యం. అభివృద్ధి గమనం రేటు ఐదు శాతమా లేక ఆరు శాతమా అనే అంశాన్ని పరిశీలించాలనీ దానికి తగినట్టు వనరులను సరీకరించడానికి అవసరమైన కృషి చేయడానికి సంసిద్ధంగా ఉన్నామా అనే విషయాన్నికూడా యోచించాలని ప్రధాని చెప్పారు.

దేశంలో తలసరి ఆదాయం, ఉద్యోగావకాశాల పెరుగుదల విషయంలో చెప్పుకోతగినంత అభివృద్ధి లేదనీ అంటూ, అందువల్లనే ఇకముందు ఆర్థికరంగంలో అభివృద్ధి గమనం రేటు నిర్ణయించే అత్యావశ్యకత ప్రాముఖ్యతతోకూడిన అంశమనీ, విదేశీ సహాయం అవసరాలు దీర్ఘకాలిక పరిస్థితులలో ఆధారపడి అభివృద్ధి గమనం లక్ష్యాలతో ప్రణాళికను రూపొందించకోవడం సాధ్యపడేటట్లు అవసరమని శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పారు.

ఇతర అంశాలతో కూడిన కృషిని చేపట్టడానికి మనం సిద్ధంగా ఉన్నామా అనే ప్రశ్న ఉదయించకూడదు. అభివృద్ధి గమనం రేటు గురించి స్పష్టమైన నిర్ణయం గైకొనవలసి వస్తుందనే అమె కోరారు.

అనిర్ణయం ద్వారా ప్రజలలో నమ్మకం విశ్వాసం కలిగించడానికి జాతీయాభివృద్ధి మండలియత్నించాలని ఆమె అన్నారు.

ఆహారధాన్యాల లోటు మిగులు నిల్వలను పరిగణనలోకి తీసుకోవలసిన ఉన్నట్లయితే, ధరల స్థిరీకరణ కార్యక్రమంలో భాగంగా దానికి నిధులు సమకూర్చాలని ప్రధాని చెప్పారు. వ్యవసాయాభివృద్ధిని ప్రోత్సహించాలని ఆర్థిక స్థోమతులను వ్యవసాయదారులకు ఇతోధికంగా వరపడి సౌకర్యాలు కల్పించాలని ఆమె సూచించారు. ఇరిగేషన్ పథకాలు, ఇంధనం, విద్యుచ్ఛక్తి, రోడ్లు, రవాణా, కమ్యూనికేషన్లు సౌకర్యాలను విస్తృతపరచాలనీ, అదేవిధంగా పరిశ్రమలను విస్తృతపరిచ్చాలనీ ఆమె సూచించారు.

ఇరిగేషన్ పథకాలు, ఇంధనం, విద్యుచ్ఛక్తి, రోడ్లు, రవాణా, కమ్యూనికేషన్లు సౌకర్యాలను విస్తృతపరచాలనీ, అదేవిధంగా పరిశ్రమలను విస్తృతపరిచ్చాలనీ ఆమె సూచించారు.

ప్రణాళికా పద్ధతిని అనుసరించి కృషి జరగాలనే విధానం అవలంబించడం అవసరమని ఆమె వివరించారు. ప్రణాళికలు లేకుండానే అభివృద్ధి సాధించవచ్చునని తాలో అన్నారని ఇక అభివృద్ధివల్ల నిధులలో ఉద్రిక్తత పర్యవసించడానికి అస్కారం ఉంటుందనీ, అంతేకాక సమస్యావళాళాలను కల్పించడమనే ఎరవలోకి ఉండనీ అన్నారు పేద ప్రజల స్థితి గతులను మెరుగుపరచడానికి మనం దీర్ఘకాలికంగా స్థిరీకరించుకున్నాము, ఈ ఆశయానికి ప్రణాళికలు లోబడుతాయి, అసమానతలను సర్దుబాటు చేయడానికికూడా ప్రణాళికలు సహాయపడుతాయని ఆమె చెప్పారు.

వనరుల సమీకరణ

నాలుగవ ప్రణాళికకు దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి అదనపు వనరుల సమీకరణ అవశ్యకమని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ గాడ్గిల్ ఉపన్యసిస్తూ నొక్కి చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వాలు అదనపు వనరులను సమీకరించడంలో, గ్రామీణప్రాంతాలలో పన్నుల జారీ చాలా ప్రధానమైన అంశం కాగలదని ప్రొఫెసర్ గాడ్గిల్ తమ ప్రసంగంలో సూచించారు ప్రభుత్వరంగసంస్థల పై పాలిటా సగటు పెట్టుబడి పరిమాణ సంవత్సరంలో 2860 కోట్లకు పెరుగుతుందని భావిస్తున్నారని. అదనపు వనరులు లేకుండా నాలుగవ ప్రణాళిక కాలంలో ఈ ఒక్క పద్దుకు కావలసిన నిధులను సమకూర్చుకోవడం సాధ్యం కాగలదని ఆయన అన్నారు.

వర్తమాన సంవత్సరానికి నిర్ణయించిపెట్టుబడికి తగ్గకుండా ప్రణాళిక ఐదు సంవత్సరాలలో పెట్టుబడి అవసరమనీ, నాలుగవ పెట్టుబడి కమిషన్ సిఫార్సుల పరిశీలనగా ప్రణాళిక పథకాలకు లభ్యమయ్యే వనరులపరిమాణం కొంత తగ్గడం సహజమని ఆయన చెప్పారు.

నాలుగవ ప్రణాళికలో ప్రముఖ స్థానం వహించే వ్యవసాయ రంగంలో మిగులు నిల్వలను మరికొంత అధికంగా పర్యాటనేయడానికి పెద్ద మొత్తంలో నిధుల కేటాయింపు అవసరం కాగలదనీ విదేశీసహాయం అవసరాలు ప్రస్తుత స్థాయికన్న సగానికంగా తగ్గుతాయని భావిస్తున్నందున, వనరుల సమీకరణం ఉన్నదని అన్నారు.

పథకాలను రూపొందించుకొని వాటిని అమలు పరచుకోవలసి విషయంలో స్థానిక సంస్థలు సహకారి సంఘాలు ఇతోధిక ప్రముఖపాత్ర నిర్వహించినట్లయితే, స్థానికంగా వనరుల సమీకరణకు దానా సహాయం కలుగుతుందనిచెప్పారు

పన్నుల హెచ్చింపు

అదనపు వనరుల సమీకరణకుపన్నుల హెచ్చింపుకూడా అవసరం కాగలదని, ఐతే ఎంతమేరకు అదనపు పన్నులు అవసరమయ్యేది ఇతర విభాగాల లక్ష్యం కాగల నిధులపై ఆధారపడిఉంటుందని ఆయన చెప్పారు.

కరీంనగర్‌లో నేత్రచికిత్సా శిబిరం

హైదరాబాద్, మే 17 (పి. టి. ఐ)

సరోజినీదేవి నేత్ర వైద్యశాల ఆధ్వర్యాన కరీంనగర్‌లోని సర్వర్ మెంటు ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటయ్యే సంచార నేత్ర వైద్యచికిత్సా శిబిరానికి రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ఈనెల 23న ప్రారంభోత్సవం చేస్తారు.

సంచారనేత్ర వైద్య చికిత్సా శిబిరాన్ని సరోజినీదేవి ఆస్పత్రిలోని ప్రముఖ వైద్యులు నిర్వహిస్తారు. ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టర్ పి. శివారెడ్డి ఈ నేత్ర వైద్య శిబిరానికి నాయకత్వం వహిస్తారు ఈ చికిత్సా శిబిరంలో 800మంది రోగులకు ప్రవేశం కల్పించడమవుతుంది శిబిరం ప్రారంభమైన వారంరోజులలోపల వారికు నేత్రరోగులకు శస్త్ర చికిత్సలు జరుగుతాయి.

ఈశిబిరం పదిరోజుల 17వ తేదీవరకు కొనసాగుతుంది. దీనిలో చికిత్సపొందే రోగులకు మందులు, ఆహారం ఉచితంగా సరఫరాచేస్తారు. పేదరోగులకు కళ్ళ అద్దాలను ఉచితంగా ఇస్తారు.

దౌర్జన్యం చేసిన నేరానికి అరెస్టు

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్, మే 17

జిల్లా లోక్ సేవక్ సంఘ అధ్యక్షులు కార్యదర్శులపై దౌర్జన్యానికి పాల్పడ్డారని పోలీసులు లోకల్ సేవక్ సంఘ అధ్యక్షుడు ఉద్యోగి ఒకరిని అరెస్టుచేసి జామీనుపై విడుదల చేసినట్టు తెలుస్తున్నది.

కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదును పురస్కరించుకొని పోలీసులు పై నేరస్థుడ్ని ఉద్యోగిని అరెస్టుచేసినట్టు తెలుస్తున్నది

రాజమండ్రి సమీపంలో అగ్నిప్రమాదం

25 ఇళ్లు దగ్ధం

రాజమండ్రి, మే 17 (పి.టి.ఐ)

ఇక్కడికి సుమారు 21 మైళ్ళదూరాన ఉన్న కేశవరం గ్రామంలో గత మంగళవారంనాడు సంభవించిన అగ్నిప్రమాదంలో 65 ఇళ్ళు 10 గడ్డివాములు, 200 ధాన్యం బస్తాలు దగ్ధమైనవి.

రాజమండ్రి పెద్దాపురంలోని అగ్నిమాపక దళాలు అగ్నిప్రమాదం జరిగిన స్థలానికి వెళ్ళి మంటలను ఆర్పాయి.

సిరూర్ సమితిలో మైనర్ ఇరిగేషన్ పథకాలకు నిధుల కేటాయింపునకై అభ్యర్థన

ఖరీఫ్ పంటకాలంలో 4 వందల టన్నుల ధాన్యం అధికోత్పత్తికై నిర్ణయం

సిర్పూర్, మే 17

ఖరీఫ్ పంటకాలంలో పూర్వకాలంలో 400 టన్నుల అదనపు ధాన్యాలు అధికంగా పండించడానికి చర్యలను సూచిస్తున్న పథకాన్ని సిర్పూర్ పంచాయతి సమితి ఆమోదించింది.

జిల్లా అభివృద్ధి బోర్డు సిర్పూరు పంచాయతి సమితి సంయుక్త సమావేశంలో పై విధంగా నిర్ణయించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ ఆర్. బాబు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ జి. జనార్దనరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ యార్ ఖాన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు

జిల్లా కలెక్టర్ శ్రీ అల్లాయార్ ఖాన్ ఈ సమావేశంలో ప్రసంగిస్తూ, ఈ సమితిలో గ్రామాల విద్యుదీకరణ కార్యక్రమం చాలా మందకొడిగా సాగుతున్నదనీ విద్యుచ్ఛక్తి సరఫరా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవడంలో రైతులు ఆసక్తి చూపడంలేదనిఅన్నారు

సమితి ప్రాంతం మొత్తంలో నాలుగు గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి సరఫరా సౌకర్యాలు కలవనీ, మిగతా గ్రామాల ప్రజలు కూడా తమ గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా సౌకర్యాలు కలుగజేసుకొనడానికి చర్యలు గైకొనాలనీ, వ్యవసాయ బావులకు పంపు సెట్టు అమర్చి విద్యుచ్ఛక్తి ద్వారా నీరు తోడడం, ఎత్తిపోసే నీటి పారుదల పథకాల ద్వారా అధికోత్పత్తి సాధించవచ్చునని ఆయన అన్నారు.

సమితి అధ్యక్షుడు శ్రీ ఆర్. బాబు ప్రసంగిస్తూ, 1950 చదరపు మైళ్ళ విస్తీర్ణంగల ఈ సమితిప్రాంతంలో అధిక భాగం దట్టమైన అడవులతో కూడిఉన్నదనీ, అవాళా లక్షా ముప్పై వేలు మాత్రమేనని రోడ్లు లేవనీ, ఈ ప్రాంతంలో అన్నదక్కడా ప్రవహించే వాగులను కలపై ఆధారపడి వ్యవసాయం సాగిస్తున్నారనీ, అయితే ఈ వాగులు పొంగిపొర్లుడు సంటలు మునిగిపోతున్నవని రాకపోకలకు సౌకర్యాలకు తీవ్రమైన ఆటంకం ఏర్పడుతున్నదనీ, సాగునీటికోసం ప్రకృతి దయపూడాక్కి ఆధారపడవలసి వస్తున్నదనీ, ప్రకృతి ఆగ్రహించినప్పుడు పంటలు పూర్తిగా దెబ్బతినడమేగాక సమితిప్రజలు తమ జీవితాలు రోడ్లు దెబ్బతిని రాకపోకలకు తీవ్ర అవరోధం ఏర్పడుతుందనీ అన్నారు

ప్రభుత్వం పల్లెలు పూర్తిచేసిన చిన్న చిన్నతరహా నీటిపారుదల పథకాలను అమలుజరిపిన పక్షంలో వరదలవెడదతో పోవడమేగాక పంటచేతికి వస్తుందనే భ్రమతోమీ ఏర్పడుతుందని శ్రీ శాబులున్నారు.

ఈపథకాల అమలుకు 51 లక్షల రూపాయలు మాత్రమే వ్యయమవుతాయనీ, 5400 ఎకరాలభూమిని అదనంగా సాగుచేయవచ్చనీ ఆయన చెప్పారు.

మరో 21 పథకాలు ప్రారంభిక పర్యాయం, అన్వేషణ సాగుతున్నదనీ, ఈ పథకాల అమలుకు 67 లక్షల రూపాయలు వ్యయమవుతాయనీ, మరో 6941 ఎకరాల భూమిని అదనంగా సాగుచేయవచ్చనీ, ఆయన చెప్పారు.

ఈ పథకాలన్నిటినీ అమలు జరిపిన పక్షంలో ఈసమితిప్రాంతం వెనుకబాటుతనం తొలగిపోగలదనీ, అభివృద్ధి సాధించగలదనీ ఆయన అన్నారు.

ఈసమితిప్రాంతంలో ఎన్నో వాగులు నదులు కలవనీ పై నగలగానది, పెద వాగు పల్లవాగు. ఎర్రవాగుల నీటిని వ్యవసాయ అవసరాలకు వినియోగించడానికి ఎత్తిపోసే నీటి పారుదల పథకాలను అమలు చేయాలని ఆయన అన్నారు

ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ యస్. ప్రభాకర్ ప్రసంగిస్తూ, ఈ ప్రాంతంలో 18 చిన్న తరహా నీటి పారుదల పథకాల నిర్మాణం ప్రస్తుతం కొనసాగుతున్నదనీ ఈ పాతికపైల నిర్మాణానికి 8 లక్షలరూపాయలు వ్యయమవుతాయనీ చెప్పారు.

పెద్ద చెరువు, సింగల చెరువు ప్రాజెక్టుల నిర్మాణంలో నెలరోజులలో పూర్తవుతుందనీ 240 ఎకరాల భూమి అదనంగా సాగులోకివస్తుందనీ ఆయన చెప్పారు.

పెన్ గంగానది ఒడ్డున ఎత్తిపోసే నీటిపారుదల ఏర్పాట్లకు 11 లక్షల రూపాయలు వ్యయమవుతాయనీ, ప్రభుత్వం ఈ పథకాన్ని మంజూరు చేసినదని ఆయనకి నిధులు లేనందున అమలు చేయడ

జాతీయ సమైక్యతపై యువజన సదస్సుకు రాష్ట్ర ప్రతినిధివర్గం

కర్నూలు, మే 17 (పిటిఐ)

"జాతీయ సమైక్యతా సాధనకు యువకులు చేయవలసిన కృషి ఏమిటి" అన్న అంశంపై 25వ తేదీనుండి వచ్చే నెల 5వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరిగే సెమినార్ లో పాల్గొనటానికి రాష్ట్రం నుండి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసారు. వారిలో ఒకరు స్థానిక వైద్య కళాశాల విద్యార్థి శ్రీ ఆర్. నరసింహం రెండవ విద్యార్థి హైదరాబాద్ విద్యార్థిని కుమారి జయశ్రీ గజేంద్ర గడ్కర్ దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 89 మంది విద్యార్థులు ఈ సెమినార్ లో పాల్గొంటారని తెలుస్తున్నది. సెమినార్ కు విద్యార్థులను ఎంపిక చేయడానికి ముందుగా వ్యాస రచన పోటీలను నిర్వహించారు.

హైదరాబాద్ నగరజిల్లా స్థాపనకు సిఫార్సు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 17

హైదరాబాదు నగరాన్ని పరిసర ప్రాంతాలను కలిపి నగరజిల్లా ఒకటి ఏర్పాటు చేయాలని, సుమారు 30 మైళ్ళ వ్యాసార్థపు వృత్తాకారంలో ఉండే ఆ జిల్లాకు ఢిల్లీ నగరాభివృద్ధి వ్యవస్థవలె ఒక నగరాభివృద్ధి వ్యవస్థను ఏర్పాటు చేయాలని హైదరాబాద్ నగరానికి సంబంధించిన భవిష్యత్ ప్రణాళిక సూచిస్తున్నది.

ఈ విధమైన నగర పాలక వ్యవస్థను ఏర్పరచడానికి అవసరమైన శాసనాన్ని రూపొందించే లోగా ప్రభుత్వం నగరానికి ఒక టౌన్ ప్లానింగ్ ట్రస్టును ఏర్పరచాలని, నగరంలో స్థిరాస్తుల ధరలు పెరిగి పోకుండా చేయడానికి స్థిరాస్తుల క్రయ విక్రయాలను స్తంభింప జేయాలని కూడా సూచిస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వ టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ హైదరాబాద్ నగర అవసరాలన్నిటినీ జాగ్రత్తగా పరిశీలించిన మీదట సమర్పించిన సమగ్రమైన నివేదికలో ఈ సూచనలు ఉన్నాయి.

ఈ నగర జిల్లా విస్తీర్ణం సుమారు 990 చదరపుమైళ్లు ఉంటుంది. హైదరాబాదు తూర్పు, హైదరాబాదు పశ్చిమ హైదరాబాద్ అర్బన్ తాలూకాలు, మేడిచల్ తాలూకా (ఇవన్నీ హైదరాబాదు జిల్లాలోని) మెదక్ జిల్లాకు చెందిన సంగారెడ్డి, గజ్వేల్ నరసాపూర్ తాలూకాలు ఉంటాయి.

ప్రస్తుతానికి ఈ ప్రాంత అభివృద్ధి పథకాలను విడివిడిగా అమలు జరిపినప్పటికీ ముందుముందు ఈ ప్రాంతాని కంతటికీ ఏకీకృత ప్రణాళికను రూపొందించి అమలు జరుపుతారు. ఈ ప్రాంతం పరిపాలనా బాధ్యతలు ఒకే అధికారి పరంగా ఉంటాయి. ఇప్పుడు ఉన్నట్లుగా కొంతప్రాంతం మునిసిపల్ కార్పొరేషన్ క్రింద, కొంత కంటోన్మెంట్ బోర్డు క్రింద, కొంత జిల్లాపరిషత్తు క్రింద, కొంతగ్రామ పంచాయతీ క్రిందఉండదు.

ఇదివరకు జరిపిన ఒక పరిశీలన ప్రకారం హైదరాబాద్ నగరప్రభావంచుట్టూ 15 మైళ్ళలోపు ప్రాంతాలపైనే ఉన్నదని తేలినది.

కాని నగర పొలిమేరలలో ఎప్పటికప్పుడు కొత్త పరిశ్రమలు నెలకొల్పబడుతున్నందున నగర ప్రభావం త్వరితగతిని విస్తరిస్తున్నది. బొంబాయి, ఢిల్లీ బ్రాడ్ గేజి రైల్వే లైనులు, జాతీయ రహదారుల వెళ్ళేప్రాంతాలలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది.

మీటర్ గేజి లైనులున్న ప్రాంతంలో కొత్త పరిశ్రమలేవీ రావడంలేదు. నగర సమీపంలో లభించే సమస్త సౌకర్యాలను తక్కువ వ్యయంతో అనుభవించాలన్న కోరికే పరిశ్రమలు ఈ విధంగా అడ్డదిడ్డంగా వ్యాపించడానికి కారణమవుతున్నది. నగర పరిధులకు బయట నెలకొల్పిన పరిశ్రమలకు మునిసిపల్ పన్ను చెల్లించవలసిన పని ఉండదు.

నగరానికి ఉత్తరదిశలో ఇప్పుడు కేంద్ర వైమానిక శిక్షణపరిషత్తు ఒకటి నెలకొల్పుతున్నారు, దానికి కనీసం 10 చదరపు మైళ్ళస్థలం అవసరమవుతున్నవి.

మెదక్ జిల్లాలోనితాలూకాలనునగర జిల్లాలో చేర్చాలని సిఫార్సుచేయడానికి భారత భారీ విద్యుత్పరికరాలు కర్మాగారంవంటి ఫ్యాక్టరీలు ఉన్నప్రాంతాలు చాలాభాగం ఆ జిల్లాలో ఉండటమే. మంజీరా ప్రాజెక్టు నుండి సమ్మతంగా నీటి సరఫరా జరుగుతుందన్న హామీ ఉన్నందున సంగారెడ్డి మౌలాలీ మధ్య భూములలో ఎన్నో కొత్తఫ్యాక్టరీలు వచ్చే అవకాశాలు ఉన్నాయి,

తూర్పువైపున నగరం మునిసిపల్ హద్దులను దాటి ఈనాటికే విస్తరించినది, త్వరలోనే హైదరాబాద్ జిల్లా పరిహద్దువరకు వ్యాపించే సూచనలున్నాయి.

20వ తేదీనాడు పత్రికా సిబ్బంది సమైక్యతాదినం

న్యూఢిల్లీ, మే 17 (పి.టి.ఐ)

సమ్మె చేస్తున్న పత్రికా సిబ్బంది పట్ల సమైక్యతా సూచకంగా మే 20వ తేదీ నాడు "సమైక్యతా దినం" జరపాలని అఖిల భారత వార్తా పత్రికా సిబ్బంది సమాఖ్య పిలుపు నిచ్చింది.

కొన్ని పత్రికల యజమానులు వేజ్ బోర్డు సిఫార్సులను అమలుపరచడానికి ఇష్టం లేనిరాకరిస్తున్నారని, ఆ కారణంగా సిబ్బంది ఇష్టం లేకుండా సమ్మె చేస్తున్నారని సమాఖ్య జారీ చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. "సమైక్యతా దినం" నాడు ఊరేగింపులు తీయాలని, సభలు ప్రదర్శనలు జరపాలని ఆదేశించినది.

డన్‌లప్ కంపెనీ చైర్మన్ సెసిల్ స్టాక్ స్వదేశానికి పయనం

హైదరాబాద్, మే 17

డన్‌లప్ కంపెనీ చైర్మన్ శ్రీ సెసిల్ స్టాక్ ఆయన భార్య నిన్న తమ స్వదేశమైన ఇంగ్లాండ్‌కు వైడ్లెరి వెళ్లారు.

శ్రీ స్టాక్ డన్‌లప్ కంపెనీ అధికారిగా మన దేశంలో 40 సంవత్సరాలు ఉన్నారు.

డన్‌లప్ ఆటోమొబైల్ సైకిల్ టైర్ల డీలర్లు శ్రీ సెసిల్ స్టాక్ గౌరవార్థం నిన్న సాయంత్రం విడ్కోలు విందు చేసారు.

తిరుమల ఆలయంలో 'క్యూ'ల అదుపునకు సిబ్బంది నియామకం

తిరుపతి, మే 17 (పి.టి.ఐ)

తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని సేవించడానికి తిరుపతికి వచ్చే యాత్రికులకు వలసిన సౌకర్యాలు కల్పించడానికి తమ శాఖ ఇతోధికంగా కృషిచేస్తుందని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ సంస్థలశాఖ మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు బుధవారంనాడు ఇక్కడ విలేకరులకు తెలిపారు.

వేసవిశాలం రోజుకు సుమారు 25 వేలమంది యాత్రికులు, భక్తులు తిరుపతికి వస్తారన్నారు.

తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలోను, వెలుపల శ్రీ స్వామివారి దర్శనార్థం జారులు తీరి నిలబడే భక్తులు యాత్రికుల సమూహాలను అదుపుచేయడానికి 25 మంది దృఢకాయులను నియమించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం సంకల్పించినట్టు మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు చెప్పారు.

గత ఆగస్టుమాసంలో తిరుమలదేవాలయంలో తటస్థించిన త్రొక్కిసలాటలో 17మంది యాత్రికులు మృతిచెందారని ఈ సంఘటన జరిగిన తర్వాత ఆలయం వద్ద తలెత్తేరద్దీని తగ్గించడానికి ఒకపథకాన్ని రూపొందించి దానిని క్రమక్రమంగా అమలు పరచడమవుతుందనీ, ఈ కార్యక్రమం పూర్తిగా అమలులోనికి రావడానికి మరో 6 నెలలు పడుతుందని ఇది సమర్థవంతంగా అమలు జరగడానికి ఆయాశాఖల అధికారులు తమ అధికారాలమేరకు బాధ్యత వహించవలసి ఉంటుందని మంత్రి అన్నారు

ఘాట్‌రోడ్ మీదుగా తిరుమలకు చేరడానికి కల్పించినరోడ్ రవాణా సౌకర్యం గురించి మంత్రి శ్రీ రామలింగరాజు ప్రస్తావించి గూడూరు, రేణిగుంట మీదుగా తిరుమలకువచ్చే దూర ప్రయాణం బస్సులతోపాటు అన్నివేళల తిరిగే 50 మోటారు శకటాలను తిరుమలకు నడపడంజరుగుతుందని అన్నారు.

అధికారినని చెప్పి మోసగించినందుకు ఏడాది కఠిన శిక్ష

నాగపూర్, మే 17 (యు.యన్.ఐ)

మారుపేర్లతో ప్రజలను మోసగించిన నేరానికి ఇప్పటికి రైలుశిక్ష అనుభవిస్తున్న డాక్టర్ బి. రామచంద్రరావు వురఫ్ నరసింగంకు నాగపూర్ సెషన్, జడ్జి మరో సంవత్సరం కఠినశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

హైదరాబాద్‌కు చెందిన ఈ వ్యక్తి వయస్సు 47 సంవత్సరాలు లోగడ చేసిన నేరాలకు ఐదేళ్ళ కఠినశిక్ష విధించారు, నాగపూర్ సెంట్రల్ జైలులో నిర్బంధించారు.

పోర్జరీచేసి దొంగపత్రాలు సృష్టించి పోలీసు అధికారినని మోసగించిన నేరంపై ఈ శిక్ష విధించారు.

1965 సంవత్సరం మే నెలలో హింగన్‌ఘాట్‌లో మోహన్‌లాల్ మిల్లు డైరెక్టర్ గ్వాలీదాస్ మోహన్‌లాల్ మోసగించాడనీ, తాను కేంద్ర నేర పరిశోధన సంస్థ (సి.బి.ఐ) పోలీసు అధికారిని చెప్పి అరెస్టు వారంట్లని చెప్పి ఏవో పత్రాలు చూపించి ఖాతా పుస్తకాలు స్వాధీనం చేయమని కోరాడు.

శ్రీ మెహన్‌లాల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆ తరువాత నిందితుడిని హైదరాబాద్‌లో అరెస్టుచేసారు.

మహేశ్ యోగితో బీటిల్స్ తెగతెంపులు

లండన్, మే 17 (ఎ.పి.)

జార్జిహారిసన్, తదితర బీటిల్స్ మహర్షి మహేశ్ యోగితో తెగతెంపులు చేసుకున్నారు. అయితే ధ్యానానికి మాత్రం స్వస్తి చెప్పలేదు.

న్యూయార్క్‌లో విలేకరులతో మాట్లాడుతూ జార్జి 'జీవితంలో ప్రతి వ్యక్తి పైకి వెళ్ళడానికి అనేక మెట్లు అవసరం. వాటిపై నుండి వెళ్ళడం అవసరం. మహర్షి మహేశ్ యోగి మాకు లభించిన మెట్లలో ఒకరు.

"ఆయనతో ఇక మేము తెగతెంపులు చేసుకున్నాము. ధ్యానానికి మాత్రం స్వస్తి చెప్పలేదు" అని అన్నారు.

వివాహములకు
నిత్యావసరాలకు
నూతన స్టాకువచ్చింది

కంజీవరం, ధర్మవరం, బెంగుళూరు గద్వాల, బొబ్బిలి
వెంకటగిరి మూలు సిల్క్
కొత్త నమూనాలలో 6,7,8,9 గజాలలో అందమైన చీరెలు లభిస్తాయి

స్త్రీలు, పిల్లలు, పెద్దలకు
బాంబేబజార్
వస్త్రాలలో అన్ని రకాల అధునాతనమైనవి
చౌక ధరలకు లభించే కేంద్రం
ఆబిడ్ సర్కిల్ స్టేషన్‌రోడ్ హైదరాబాద్

ఎక్కువ నీటితో ఎక్కువ ఆహారము
VOLTAS
ఉత్పత్తిచేయుటకు
Lister LAKSHMIRATAN
లిస్టర్-లక్ష్మీరతన్
ఆయిల్ ఇంజన్లతో పనిచేసే సెంట్రిఫ్యూగల్ పంప్‌సెట్లు



దృఢమైన నిర్మాణము, ఎడతెగక కలకాలమైన ఉపయోగమునకు ఉత్తమమైనది.

ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ అప్పుతోనే అత్యధిక అభివృద్ధి అవుతుంది

ఇంజను: నడపడానికి సులువైనది మూయబడిన క్రేంక్‌కేస్ మరియు పోర్స్‌ఫీడ్ లూబ్రికేషన్. క్రూడ్ ఆయిల్‌తో పనిచేస్తోంది. రెండు కంబస్టన్ చేంబర్లు వున్నాయి కనుక చలికాలములో కూడ సులభముగా స్టార్ట్ అవుతోంది.

పంప్: మేలు రకపు ఇనుముతో హైడ్రాలిక్ మరియు మెకానికల్ తత్వములకు అనుసారంగా నిర్మింపబడినది.

రకములు: 6, 8, మరియు 12 హెచ్.పి. సైజులలో క్రింది మోడల్‌లు వున్నాయి: ట్రాలీ మీద అమర్చబడినది. బేస్ మీద అమర్చబడినది. ఇంజను మరియు పంప్, కాంక్రీట్ నేల మీద అమర్చబడి బెల్ట్‌తో తిరిగే మోడల్.

సామర్థ్యము: నిముషానికి 541.3 నుండి 2787 లీటర్ల వరకు.

పంప్ చేయగల ఎత్తు: 6 నుండి 20 మీటర్ల వరకు.

పిటికి సర్వీస్ మరియు విడి భాగములను యిచ్చుటకు వాల్టాస్ వారికి దేశమంతటా ఏర్పాట్లుకలవు.

తయారుచేయువారు:
ఇంగ్లాండులోని ఆర్. ఎ. లిస్టర్ & కంపెనీ లిమిటెడ్ యొక్క లైసెన్సు క్రింద:
లిస్టర్-లక్ష్మీరతన్ ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, ఫరీదాబాద్
డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

VT-4677

87/డి, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్
ఆమోదిత డీలర్లు:
